विभागीय अनुभाग
राजभाषा खंड
डा. स. ........
तारीख........

रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price ; Rs. 43-00 *Paise*
మూల్యము : రూ. 43-00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

पाधिकार से पकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| सं. २ | नई दिल्ली | बुदवार | १३ आक्टोबर, २००४ / ३० बाद्रपद | संण्ड, १३ |
|---|---|---|---|---|
| No. 2 | New Delhi | Wednesday | 13th October, 2004/30 Bhadrapadh | Vol. 13 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 13 అక్టోబర్ 2004 / 30 భాద్రపద | సంపుటము 13 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

**New Delhi, 29th June 2004/12 Ashada, 1926 Saka**

**New Delhi, 16th August, 2004/30 Adika Sravan 1926 Saka**

The Translations in Telugu of the following Acts namely :-

(1) The Central Reserve Police Force Act, 1949 (Act 66 of 1949); (2) The Civil Defence Act,1968 (Act 27 of 1968); (3) The Excise (Malt Liquors) Act, 1890 (Act 13 of 1890); (4) The Indian Independence Pakistan Courts (Pending Proceedings) Act, 1952 (Act 9 of 1952); (5) The National Commission for Minorities Act, 1992 (Act 19 of 1992); (6) The National Trust for Welfare of Persons with Autism, Cerebral Palsy, Mental Retardation and Multiple Disabilities Act, 1999 (Act 44 of 1999); (7) The Small Coins (Offences) Act, 1971 (Act 52 of 1971); (8) The Taxation Laws (Continuation and Validation of Recovery Proceedings) Act, 1964 (Act 11 of 1964) and (9) The Passport (Entry into India) Act, 1920.(Act 34 of 1920) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) కేంద్ర రిజర్వు పోలీసు బల చట్టము, 1949 (1949 లోని 66వ చట్టము); (2) పౌర రక్షణ చట్టము, 1968 (1968 లోని 27వ చట్టము); (3) ఎక్సైజు (మాల్ట్ మద్యముల) చట్టము, 1890 (1890 లోని 13 వ చట్టము); (4) భారత స్వాతంత్ర్య - పాకిస్తాను న్యాయస్థానముల (పెండింగు ప్రోసీడింగుల) చట్టము, 1952 (1952 లోని 9వ చట్టము); (5) జాతీయ అల్ప సంఖ్యాక వర్గముల కమీషను చట్టము, 1992 (1992 లోని 19వ చట్టము); (6) ఆటిజమ్, సెరిబ్రల్ పాల్సి, బుద్ధి మాంద్యత మరియు బహు వికలాంగత కలిగిన వ్యక్తుల సంక్షేమ జాతీయ ట్రస్టు చట్టము, 1999 (1999 లోని 44వ చట్టము); (7) చిన్న నాణెముల (అపరాధముల) చట్టము, 1971 (1971 లోని 52వ చట్టము); (8) పన్ను విధింపు శాసనముల (వసూలు ప్రోసీడింగుల కొనసాగింపు మరియు శాసనమాన్యత) చట్టము, 1964 (1964 లోని 11వ చట్టము) మరియు (9) పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 (1920 లోని 34వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920
## (1920లో 34వ చట్టము)

(9 సెప్టెంబరు, 1920)

భారతదేశములో ప్రవేశించు వ్యక్తుల నుండి పాస్‌పోర్టుల నపేక్షించు అధికారమును తీసుకొనుటకైన చట్టము

భారతదేశములో ప్రవేశించు వ్యక్తుల నుండి పాస్‌పోర్టుల నపేక్షించు అధికారమును తీసికొనుట సముచితమైనందున ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును పాస్‌పోర్టు (భారతదేశములో ప్రవేశము) చట్టము, 1920 అని పేర్కొననగును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో విషయగతమైన లేక సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప- నిర్వచనములు.

"ప్రవేశము" అనగా జల, భూ, లేక వాయు మార్గముల ద్వారా ప్రవేశము అని అర్థము;

"పాస్‌పోర్టు" అనగా, విహిత ప్రాధికారిచే జారీచేయబడి లేక నవీకరింపబడి, మరియు ఏ తరగతికి చెందునో ఆ తరగతి పాస్‌పోర్టులను గురించి విహితపరచబడిన షరతుల కనుగుణముగా నున్నదై తత్సమయమున అమలులోనున్న పాస్‌పోర్టు అని అర్థము; మరియు

"విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహిత పరచిన అని అర్థము.

3. (1) భారతదేశములో ప్రవేశించు వ్యక్తులు పాస్‌పోర్టులను కలిగి యుండవలెనని అపేక్షించుటకును ఆ ప్రయోజనమునకు సహాయకము లేక ఆనుషంగికము అయినట్టి అన్ని విషయముల కొరకును కేంద్ర ప్రభుత్వము నియమములు చేయవచ్చును. నియమములు చేయు అధికారము.

(2) పైన చెప్పిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము లేకుండ అట్టి నియమములు-

(ఏ) ఏ వ్యక్తియైనను తనకు జారీచేయబడిన పాస్‌పోర్టు తనవద్ద లేకుండ భారతదేశములోగాని అందలి ఏ భాగమునందుగాని ప్రవేశమును నిషేధించ వచ్చును;

(బి) ఈ చట్టము నిమిత్తము ఏ ప్రాధికారులు పాస్‌పోర్టులను జారీ చేయవలసియుండునో లేక నవీకరించవలసియుండునో మరియు వారు ఏ షరతులను పాటించవలసియుండునో విహితపరచవచ్చును; మరియు

(సి) అట్టి నియమములలోని ఏ నిబంధన నుండియైనను బేషరతుగాగాని ఏదేని షరతుపైగాని, ఏ వ్యక్తినైనను లేక ఏ తరగతి వ్యక్తులనైనను, మినహాయించుటకు నిబంధన చేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నియమములు, దాని యొక్క ఏదేని ఉల్లంఘనకు లేక అట్టి ఏదేని నియమపు ప్రాధికారము క్రింద జారీచేయబడిన ఏదేని ఉత్తరువు యొక్క ఆదేశపు ఉల్లంఘనకు అయిదు సంవత్సరముల వరకు కారావాసముతో లేక అయిదువేల రూపాయల వరకు ఉండు జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపదగియుండునని నిబంధించవచ్చును.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన అన్ని నియమములు రాజపత్రములో ప్రచురించబడవలెను, మరియు అటుపైన అవి ఈ చట్టములో అనుశాసింపబడియుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

(5) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము, అది చేయబడిన తర్వాత వీలైనంత త్వరితముగా పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షములో, అది అధివేశనములో నున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధి వరకు ఉంచబడవలెను. అట్టి కాలావధి ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకంటే ఎక్కువ అనుక్రమ అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు దానిని అట్లు ఉంచిన అధివేశనముగాని దాని అవ్యవహితానంతర అధివేశనముగాని ముగియులోపల ఉభయ సదనములు ఆ నియమములలో ఏవేని మార్పులను చేయుటకు అంగీకరించిన యెడల, లేక ఉభయ సదనములు ఆ నియమము చేయబడరాదని అంగీకరించినయెడల, సందర్భానుసారముగ, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే తదనంతరము ప్రభావము కలిగియుండును, లేక ప్రభావశూన్యమైనదగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

తదుపరి నేరములకు శిక్ష.

3ఎ. ఈ చట్టము క్రింద చేసిన నియమముల లేక ఆదేశముల ద్వారా నేర నిర్ధారణకు గురైన వారెవరైన మరల ఈ చట్టము క్రింద నేర నిర్ధారణకు గురి అయినచో, తదుపరి నేరమునకు రెండింతల శిక్షకు పాత్రుడగును.

అరెస్టు చేయుటకు అధికారము.

4. (1) సబ్-ఇన్‌స్పెక్టరు హోదాకంటె తక్కువకాని హోదాగల పోలీసు అధికారి ఎవరైనను, కేంద్ర ప్రభుత్వముచే ఈ విషయమై సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అధికారము పొందినట్టి కస్టమ్సు విభాగమునకు చెందిన అధికారి ఎవరైనను, 3వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నియమము లేక ఉత్తరువును ఉల్లంఘించిన లేక ఉల్లంఘించినట్లు యుక్తమైన అనుమానమునకు గురియైన ఏ వ్యక్తినైనను వారంటు లేకుండ అరెస్టు చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద అరెస్టుచేయు ప్రతి అధికారియు, అరెస్టు చేయబడిన వ్యక్తిని ఆ కేసులో అధికారితగల మేజిస్ట్రేటు సమక్షమున లేక అత్యంత సమీపమునగల పోలీసు స్టేషను బాధ్యతగల అధికారి వద్దకు అనావశ్యకమైన

జాప్యము లేకుండ, తీసికొనిపోవలెను లేక పంపవలెను, మరియు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 (1974లో 2) యొక్క 57వ పరచ్ఛేదములోని నిబంధనలు, వీలైనంతమేరకు, ఏదేని అట్టి అరెస్టు విషయములో వర్తించవలెను.

5. భారతదేశములో పాస్‌పోర్టు లేకుండ ప్రవేశించుటను నిషేధించుచు 3వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏ నియమమునైనను ఉల్లంఘించి భారతదేశము నందు ప్రవేశించిన ఏ వ్యక్తినైనను భారతదేశము నుండి తొలగించుటకు కేంద్ర ప్రభుత్వము, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా ఆదేశించవచ్చును, మరియు అటుపై ప్రభుత్వము యొక్క ఏ అధికారియైనను అట్టి ఆదేశమును అమలుపరచుటకు అవశ్యకమగు యుక్తమైన అన్ని అధికారములను కలిగియుండవలెను. తొలగించు అధికారము

6. బి-భాగము రాజ్యముల (శాసనముల) చట్టము, 1951 (1951లో 3) యొక్క 3వ పరిచ్ఛేదము మరియు అనుసూచి ద్వారా రద్దుచేయబడినది. బి-భాగము రాజ్యములకు చట్టపు వర్తింపు.

టి. కె. విశ్వనాథన్
కార్యదర్శి, భారత ప్రభుత్వము